

అరచి అరచి అలసి ఆగిపోయిన గయ్యాళి అర్ధాంగిలాగ కురిసీ కురిసి వెలిసిపోయింది వాన. ఆకాశం మాత్రం తెరిపిలేని వెలిబారిన మబ్బులతో నిండి వున్నది. దూరం నుంచి అసమర్థుడు గొణుగుతున్నట్లు సగం సగం వినిపిస్తూన్నది ఉరుము.

మృగశిర వెళ్ళనే లేదు. రోళ్ళు పగుల గొడ్తానంటూ వచ్చిన రోహిణే పోలేదు. ముత్యాలమ్మ దేవతకు వానాకులు పుట్టేట్లు నీళ్ళెవరూ పొయ్యలేదు. శివాలయం నీటికన్నాలు మూసివేసి సహస్ర ఘటాభిషేకం యెవ్వరూ చెయ్యలేదు.

ఇంకా దంతెల తాకుడుకి చెలకలు పులకరించి సేద్యానికి సిద్ధపడలేదు. వేసంగి దూగాడ్పులకు లేచిపోయిన పునుగు గడ్డి కప్పుకి సజ్జ చొప్పకట్టల మాసికలు వేసుకోలేదు గ్రామీణులు. తాటాకు గోడగులకి మారాకు వేయించుకోలేదు. దబ్బనాలతో గూడచాప చిరుగుల్ని సంధించలేదు. బసవన్న కొమ్ములకి రాసిన మడ్డి ఆముదం తడి ఆరలేదు. చెరువు తూము మరగొమ్మ మూయలేదు. పెద్ద కాల్వ సరిజేయలేదు. అలగామారీ పిల్లలు వచ్చి బాలింతరాలు కప్పతల్లిని నూరేగిస్తూ పాటలు పాడలేదు.

మరి? మరి? ఎవరికోసం ఈ వర్షం? ఎవరికోపం యీ వర్షం? చిక్కిపోయిన, పొరపొచ్చాలతో వొక్కి వొడలిపోయిన తెలుగులపైన దిక్కుమేనుగులకే పయ్యెర దేవునికి యెందుకింత కోపం?

ఎందుకు ఈ వర్షం? ఖాండవం దహించుకు పోతున్నదనా? ధాతునాటి క్షామం తిరిగి తారసిల్లాలనా? చేదాళ్ళకి నార సరిపోలేదనా—గోదావరికి వరద రాలేదనా—కృష్ణమ్మ కోపంతో పొంగిపోలేదనా—కొంపా గూడు కూలిపోలేదనా?

ఇవ్వాల్టికి నాల్గు రోజులు. ఇప్పుడు వాచాలుడు గోలనించి నిశ్శబ్దంలాగ వాన నించి తెరిపి.

ఊపిరి పీల్చుకున్నారు జనం. ఊరి బైటకి వెళ్ళి చూసింది కొంటెకారు. రోడ్డు చెరువు కట్టలాగుంది. ఎప్పుడూ నడివానల కాలంలో తడి కనబడే నీటిజాళ్ళు మొరపవాగుల్లా తెల్లదాచుల మెలికల్లు దీస్తున్నాయి. కత్తువపైన మూడడుగుల నీరు పారుతూన్నది.

చిన్నపిల్లలు తలుపుల్లోంచి తలలు రిక్కిరిస్తోంటే, యింకొంచెం పెద్దపిల్లలు పడవలకని కాగితాలు పాడుచేస్తోంటే, కుర్రకారు వరదా వెల్లువలు చూస్తూ షికార్లు కొడుతూంటే, సంసార్లు ఆకాశం వంక చూసి యిల్లు సరిజేసుకుంటూంటే గాంభీర్యం పులిమిన భయంతో మూడంకె వేసుక్కుని దుప్పట్లో ముణగదీసుక్కూర్చున్నారు ముసలివాళ్ళు.

ఏటినించి చెరువ్వేపు అలుగు వాగునబడి యెదురెక్కుతూన్న రొయ్యల్ని మాగాటి గెవాలమీద నిల్చుని ముల్లుగర్రలతో కొడ్తున్నాడు జమలాపురి. దిగువన కట్టవేసి వల పెట్టేడు. రెట్టకొద్దీ నీటిమీద పారాడిన తెల్లని చారనల్లా బొడుతున్నాడు. బొత్తుగా తిండిరంది మనిషేని కాదు కానీ ఈ రోజుల్లోనే—మరి రొయ్యలంటూ తగిల్తే ఈ వరదకే—తగిల్తే ఈ వరదకే!

వాడి పెళ్ళాం వూళ్ళోలేదు. ఆ ఊరి ప్రక్కనే పారుతూ ప్రస్తుతం పొర్లుతూ వున్న కట్టలేరు— యేటిన్నే యేటిన్నే యెగువన ఈ వూర్నించి పదిహేను మైళ్ళ దూరంలోవున్న పుట్టింట్లో వుంది. పురుడొచ్చి పది రోజులయింది. మగపిల్లాడు.

మళ్ళీ సన్నగా తుప్పర మొదలయింది. పొద్దు గుంకబోతూన్నది. నీర్కావి కండువా పరచి వలలో తడుముకున్నాడు. పది రొయ్యలూ రెండు బురదమట్టలూ దొరికినయ్. చేతులూ కాళ్ళు కడుక్కుని చేవలు మూటగట్టుకుని వూళ్ళోకి దారి తీశాడు.

పండిత గోపాలాచార్యుల వారి

**జీవామృతం**

ఆరోగ్యమునకు-బలమునకు

**అరుణ**

స్త్రీల ఆరోగ్యానికి

**బాలపాల**

బిడ్డల టానిక్కు

**రక్తశోధక**

రక్తశుద్ధికి

**చ్యవనప్రాశన**

దగ్గుకు

ఆయుర్వేదాశ్రమము-బ్రాంచి బిల్డింగ్-మదరాసు



**మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు**

1. తెల్సుకోదగ్గవి:- మీ జీవితసుఖసంతోషాలకు మీరు తెలుసుకోదగ్గ అనేక వందల అద్భుత విషయాలు. రూ 5-00

2. అద్భుత హాస్య కథలు:- మీరు నవ్వడానికి, యితరులను బాగా నవ్వించటానికి కొన్ని వందల నవ్వించే కథలు. రూ.3-50.

3. జీతిపనులు:- చిన్న పరిశ్రమలకు సర్కారికి సంపాదవడానికి కావలసిన సరుకులు, సులభంగా చేసుకొనే విధానాలు రూ.3-50.

4. మంత్రశక్తి:- మాకోర్కెలు నెరవేర్చుకోవడానికి వివిధ మంత్రాలు వాటి అద్భుత రహస్యాలు సాధనసమార్గాలు. రూ 3-50.

5. జీవిత రహస్యాలు:- మీ దాంపత్య జీవితాన్ని సంపూర్ణ ఆనందమయం చేసుకోవటానికి అనేక దివ్య కామసూత్రాలు. రూ.3-50

6. యువతి:- స్త్రీలను గురించి యువతీ యువకులు తెలుసుకోదగిన అనేక అద్భుత కుతూహల విషయాలు రూ.3-50.

7. సంతానము:- కామసుఖాలు అనుభవించుచుకూడ అవసరం లేనప్పుడు గర్భం రాకుండా 60 సులభ మార్గాలు. రూ.3-50.

గ్రంథకర్త ఎ. యస్. మూర్తి, యం. ఏ. పోస్టు ఖర్చులుచితం. దేశసేవా ప్రచురణలు, ఏలూరు. 2. ఆంధ్రకు. స్వాప్సు మిశ్రాలు పంపినవారికి వి.పి. పోస్టుద్వారా పంపబడును.



వాయిదా చెల్లింపు పద్ధతిన నెలకు రు. 10 కట్టి ట్రాన్‌సిస్టర్ పొందండి!




"మేసర్ 70" పరికొత్త జపాన్ మోడల్ ఆకర్షణీయమైనది, పొవి గలది. డయల్ లైటు గల ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్‌సిస్టర్. ప్రతి గ్రామానికి ఏజెంట్లు కావలెను. త్వరపడండి.

WRITE YOUR LETTER TODAY

MUSIC & SOUND (N)
P. BOX 1576, DELHI-6



ఉచితము! ఉచితము!

# తెల్ల మచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పను. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచారానిమిత్తము ఒక సీసా మందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

Western India Co., (V.N.)
P.O. Katri Sarai (Gaya)


# తుఫాను

జమ్మేర్ల బజార్ల మోకాళ్ల లోతు నీళ్లుంటే ఆశ్చర్యపోలేదు జమలాపురి. నిశ్చింతంగా తుంచె పైకెగగట్టుకుని పాగి పోతుంటాడు కాలువలకి అడ్డంగా పోతుంది పొంగుతూన్న అలుగువాగు పూళ్లో నీరు వెదుతూ వున్నది. ఇరక బజారు గచ్చుదారి వళ్లం మునిగి, దారి రొంతు మునిగి వరద నీటిలో కలిసిపోతోంది దారి.

ఇంటిముందు నిల్చుని చూస్తే ఉత్తరం దిక్కున పడమటి కొనకి, యేటి నీటికి అల్లుకుపోయి కన్పించింది వరద—అప్పుడు కొంచెం అచ్చెరువే అన్పించింది.

వసారాలో అరుగుమీద కూర్చుని రొయ్యలు పొట్టు వొలవ సాగేడు. అప్పుడే వొచ్చిన నారయ్య చుట్ట నోట్లో బెట్టుకుని చూస్తూ కూర్చున్నాడు. నారయ్య ముఖంకేసి చూశాడు జమలాపురి. నారయ్య ముసిముసిగా నవ్వేడు. అతనలా నవ్వేడంటే చాలు—అసలు ఆచుట్ట నోట్లోంచి తీసి అతనెప్పుడూ మాట్లాడ్డు. ఒక్కోమాటని వ్యక్తం చెయ్యడానికి ఒక్కోనవ్వు—చాలా నవ్వు లున్నాయి నారయ్య దగ్గర.

మొదట నాలుగు—ఉహూ కాదనుకుని అయిదు రొయ్యలూ రెండు చేపలూ తనకి వుంచేసుకుని మిగతావి నారయ్య యింటికి తీసికెళ్ళి యిచ్చేశాడు. ఓ సీసాడు పోయించుకు వచ్చి యింట్లో పెట్టి, మసాలా దినుసులు, కారం మానె—తీసుకురావడానికి వెళ్తూ పాడుకో సాగేడు జమలాపురి—

> 'దేవుడనే వోడున్నాడా వణి
> మడిసికి కలిగెను చందేహం
> మడుసులనే వోమ్లున్నారా వణి
> బగమంతుడి కొచ్చెను వనుమానం'

వింటూ వేదాంతిలా విరాగిలా నవ్వేడు నారయ్య. జమలాపురి సారాఖాతా సరిగా జమ కట్టేదే పాటో తనకి తెలీదా—కానీ కాలు కదలకండా బుడుగులు తేలే మునుర్లో రొయ్యల చేపుడు—యిట్లాంటి విలువైన అవసరాలు శానా గడుస్తుంటాయి వాడివల్ల.

జమలాపురికి ఆస్తి వుంది. ఓ చుట్టిల్లూ—ఓ బర్రె. ఇటీవల పెళ్లి వల్ల సంక్రమించిన ఆస్తి—హ్హహ్హా—పెళ్లామే. కూలికి పోతాడు జమలాపురి. ఇద్దరికి అన్నిపస్తే—తరచూ అన్నిస్తూనే వుంటుంది—ఒకుపుగా దొంగతనాలు చేసి తిండి సంపాదించుకుంటే చేలుకోడు

'వాడేదో కాదు? రోజా బత్తాయి—అరి కోళ్ళా—మంది మాటు బెట్టిన అడివి పందులు.

వాడి పెళ్లాం మంగికివ్వి నచ్చలేదు! ఒకటి రెండు సార్లు పెళ్లాం వున్నప్పుడే తన ప్రయోజకత్వం బైటపడ్డది. మంగికి తెలిసి ఆరిచింది. తను కొట్టేడు. ఓ రెండు పూటలు తిండి మానేసింది పెళ్లాం.

మంగికూడా కూలికిపోయి — బియ్యం దంచో, కారం దంచో, యిళ్లు అలికో కాస్త సంపాయించుకు రాసాగినాక శ్రమించి బ్రతకడం కొంచెం అలవాటయింది జమలాపురికి. కొంచెం తిన్నని బాటమీద నడవడంకూడా అలవడ్డది.

* * *

అతిశయించింది అలుగు వాగు. వందుకునే సామాగ్రి, ఓ మంచమూ, ఎందుకేనా మంచిదని సొరకాయ బుర్రా—ముఖ్యమైన సామాను అంతా చేరవేసి నారయ్య యింటికి చేరుకున్నాడు జమలాపురి.

అలుగువాగు నీటిలో తనయింటి వసారాలోని అరుగు మునిగి పోయింది. అట్లా నారయ్య యింటి మెరకల మీన్నించువిచూస్తే తన చుట్టిల్లూ జాలిగా తనకేసే చూస్తున్నట్లన్పించింది. నీరు పెరుగుతూన్నట్లుంది. వరద వూళ్లోకి పోటేసుకుని వస్తోంది.

చాకళ్లు మూటలూ సామాన్లూ తీసుకుని వూళ్లోకి తల దాచుకోవడానికి వస్తున్నారు. రెండేళ్ల క్రితం యెలక్షన్లో నిలబడి వోడిపోయిన సమతావాది భూషణం మేడవేపు వరుగుతీసింది జనం— గోవర్ధన గిరికి పరిగెడుతూన్న గోపాలురులా.

'య్యవ — పొద్దున్న యేరు యెల్లవ తీసినాది కదనాయి యింకా యేందిది?'

'ఎర్రి మొగవా—ఎల్లవొచ్చినంక వాన యెనకబట్టం మీ తాత మాతాత సారాడుతా వున్న కాలంలో — ఇప్పుడెల్లవొచ్చినంక మోపైతాది వాన—' ఒక అడుగు ముందుకువేసి ఆకాశంకేసి చూశాడు నారయ్య.

తానూ బయటికి వొచ్చి చూశాడు జమలాపురి.

'నిగ్గుదేల్తావుంది మబ్బు—ఇదేదో నాసి వానికొచ్చి పటుగుంది'

'య్యక— విరుడెల్లా వాన్లు లేక సచ్చిపోయినాం — ఈతూకి వాన్లు మోపై పత్తా వుండాం—'

బజారున యిద్దరు ముగ్గురు కొంటె

# తంపాను

కారు నవ్వులూ మాటలూ వస్పించినయ్—ఇద్దరూ బజారులోకి నడిచేరు.

'జమలయ్యా—య్యవ—యేంటే ఊహెన్నో వున్నవేం? ఆడ వారదకి చింతపల్లి మాండి తోపునించి కాయలు గొట్టకొస్తన్నాయంట. ఎల్లవకి మన బాడవాలో బావన ముడుక్కాడ మేటేసివాయుంట' ...

'ఎవురన్నారాయ్?'

'ఎవురేంది — వాళ్ళంతా కానామంది పోనే పోతనేవా—'

'య్యవ—పోదాయి పాపాయ్ జమలయ్యా—నాలుగు మాండికాయలన్నా చంపొచ్చుకొచ్చుకుందాం—' అన్న నారయ్యకి

గంగెద్దులా తలకాయూపి 'హి...నా...లోద్ది—' అన్నాడు జమలాపురి.

ఎప్పుడూ యిలాంటి సంఘటనల్లో పిరికితనం మొదలై ఆశలు పుట్టగొడుగులా పుడుతుంటయ్ ఆ పిరికితనంలో. ధైర్యవంతుల్నికూడ గట్టుకు రావాలని పిరికివాళ్ళు తాపత్రయ పడుతుంటారు. జీవితంలో సాహసమే ఒక పద్ధతిగా వ్యవహరించే అలాంటి కొందరు, ఆ సాహసంలోని ఆనందంకోసమూ, తోటివారి మెప్పుదలా విభ్రాంతికోసమే కళ్ళు మూసుకుని జలావర్తాల్లోకి దూకుతారు. చవిటి బుడుగుల్లోకి నడుస్తారు.

నడుస్తున్నాడు జమలాపురి. మనస్సులో రొయ్యలఖూరా, నారయ్య యింట్లో వేడి వేడి బువ్వా-సుళ్ళు తిరుగుతున్న అలుగు వరదలో తన చుట్టిల్లు వచ్చి బాలింతరాలయిన మంగి —దాని చేతుల్లో పసి నెత్తుటికందూ— తనపేగు మొదలినయ్.

కుప్పలు కుప్పలుగా పడివున్న అవకాశాల్లాగా మేటవేసి కన్పించినయ్ మామిడి కాయలు — బంగినపల్లి, పెద్దరసాలూ, మలగోబాలు హిమాంపసందులూ. కండువా నిండా మూటగట్టసాగేడు నారయ్య. తానూ అనుసరించేడు జమలాపురి. వాడ్నుస్నే చాల మంది యేరుకుంటున్నారు.

జమలాపురి యింకొంచెం వరదలోకి వెళ్ళి వల విసిరి మామిడికాయలు లాక్కొవస్తోంటె నారయ్య ఆశగా మెరుస్తున్న కళ్ళతో మెచ్చుకుంటున్నాడు.

ఏటి వెల్లువ యింకా పెరిగిపోతో వుంది. పెద్ద పెద్ద చెట్లు కొమ్మలు కొట్టుకు వస్తున్నాయి. ఊహాత చెట్లూ, పాములూ, తుప్పలూ—


మామిడికాయలు యేరుతూనే వున్నారు.

చింతపల్లి మామిడి తోపంటే మామూలీ తోటకాదు. అక్కడ లేని మామిడి రకం లేదు.

కుప్పలు కుప్పలుగా మొన్నటి గాలివానకి రాలిన కాయలు— వాటి ప్రక్కన విల్చుని దిగులుముఖం వేసుకున్న కాపలాదారూ, తోట పాడిన కాప్పూ కళ్ళలో మెదిలేరు జమలాపురికి. కాయలు వరదలో కొట్టుకుపోతూ వున్నయ్. తోటపాడిన వాడు గుండెలు బాదుకుంటూ కాయలంటే పరిగెడుతూ వరదలో పడ్డాడు.

మామిడికాయ లేరుకుని తిరిగొచ్చేముందు అప్పుడే వొచ్చిన వెల్లువ తెప్పకి కొట్టుకొచ్చి బాపనమడుగు ఒడ్డుని మేటవేసింది. ఓ మనిషి శవం విరిగిపోయిన మామిడి మండని కావిలించుకునివున్న ఆ శవం— చింతపల్లితోట ఆసామీదై వుంటుందనుకున్నారు.

మనస్సు వికలం అయి యింటక వచ్చేడు జమలాపురి.



వాన కొంచెం తెరిపిచ్చింది, మూణ్నాలుగు గంటల్నించి.

నారయ్య బులిపెం చెప్పుక్కర్లేదు నాలుగునందల మామిడికాయ పోగయింది. ఇట్టాంటి సదుపాయాలు చాలా వానరు తయ్ జమలాపురి వల్ల. ఈ యేడింక ఆవకాయ పెట్టినట్లే లెమ్మనుకుని పూరుకున్నాడు రెండు మూడు సార్లు మామిడికాయలకోసం తిరిగి తిరిగి. ఇట్టా పుట్టి పున్నెనికి కాయ అమరాల్సిందే!!!

తురక బజార్న వరద యింకొంచెం పెరిగింది.

నారయ్య మామిడికాయ ముక్కలు తరిగే కత్తిపీటకోసం తిరుగుతున్నాడు. విడిగని పించి జమలాపురి తూరుపు బజారికి నడిచేడు మోకాటిని మించిన నీళ్లలో ఇంకా ఆకాశం బుంగమూతి వడప లేదు.

గరిసాహెబు మట్టికొంప పూర్తిగా గోడలు మునిగినయ్. గచ్చుబావి కంచె గోడకూడా కనబడటం లేదు. సగం గింజలు తీసుకున్న రాఘవయ్య పాటర్లో పచ్చాన్లు పూర్తిగా తడిసేపోయినయ్. అతని ముఖంలో నెత్తురుచుక్క లేదు.

జమలాపురికి గుర్తొచ్చింది. నిరుడీ రోజుల్లో బొత్తిగా కటకటాల్డి పోతే వుంటే నాగుకు ఓ రెండు కుండలు జొన్నలిమ్మని బతిమాలేడు తాను ససేమిరా లెవ్వన్నాడు. తన ముఖంలోకి యిప్పుడు చూడగానే రాఘవయ్య కాసంగతి గుర్తొచ్చి వుంటుందా ?

ఆసాముల బజార్నకూడా వరద పట్టింది కానీ వాళ్లు సిమెంటు తాపళం చేయించిన పెద్ద పెద్ద యెత్తయిన అరుగుల పాతళ్లలో పోసుకున్నారు గింజ.

తన యింటికి వచ్చేడు. గోడల పూర్తిగా వరదలో మునిగి పోయినాయి. ఇటువేపు పోవెక్కువ లెదుగానీ లేకపోతే ఇంపాటికి యిల్లు యేటికి జేరి వుండల్సిందే

వెనక్కి తిరిగి నారయ్య యింటికి పోయినాడు. కత్తిపీట యెక్కణ్ణుంచో సంపాదించి మామిడికాయలు తరుగుతూనే వున్నాడు నారయ్య.


కళ్లల్లో మామిడిపండ నెట్టుకుని వరదన కొట్టుకొచ్చి మామిడికాయల



సపత్
మలామ్
తామర, గజ్జి, చిడుము
పాదములమీద మరియు వేళ్ల మధ్య పగుళ్లను
పోగొట్టుటకు దివ్యమైనది.
SAPAT & CO., BOMBAY 2.

ఏజంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్
బకింగ్‌హాం పేట, విజయవాడ—2.

మీ సరకులు ఎగుమతి చేయటం ఎలా?



యంత్ర వాహినులద్వారానే!
అయితే దీన్ని కదిపే శక్తి ఎది?
ఆంధ్రా బ్యాంకు వారు మీకిచ్చు
ఎగుమతి వసతులు, సహకారమే!
ఇది విదేశ మారకము, వాణిజ్య
సలహాలు, విదేశాలతో
సంప్రదింపులు

ఆంధ్రా బ్యాంకును
మీ ప్రప్రథమరేష్ఠగా చేసుకోండి.

THE ANDHRA BANK LTD

ది ఆంధ్రా బ్యాంకు
లిమిటెడ్
(ఆంధ్ర ప్రదేశములో అధికమైన
బ్రాంచీలుగల బ్యాంకు)
సెంట్రల్ ఆఫీసు:
సుల్తాను బజారు, హైదరాబాదు
కె. గోపాలరావు, చేర్మను
యం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజరు




ఉద్యోగములు

జపాన్ ఆర్ట్స్ ... 650 ...

JAPAN ARTS (55)
Box 1554. Delhi 6.

ఉచితం! ఉచితం !! ఉచితం !!!

తెల్లమచ్చలు

తెల్లమచ్చలు నివారించుటలో మా మందు 31 సంవత్సరముల పైగా ప్రసిద్ధి చెందినది. ఉచితంగా ఎందుకు ఒక చిన్న సీసా మందును వాడి మీ వ్యాధిని పోగొట్టుకొండి. వాడిన 7 రోజులలోనే తృప్తి కలుగును.

Jawahar Chikitsa Kendra
(P. O.) Katrisarai (Gaya)

# తుఫాను

దగ్గరే మేటవేసిన మనిషి మెదిలేడు జమలాపురికి.

* * *

ఇవ్వాల్టికి వారం రోజులు—ఎడ తెరిపి లేని వాన.

నీరుకట్టుడు గాడు వచ్చి చెప్పేడు రొప్పుతూ — చెరువుకట్టకి సమానంగా ఉన్నాయి నీళ్ళని. ఊళ్ళోని జనమంతా కంగారుగా చెరువువైపు పరిగెత్తేరు.

జమలాపురి తానూ పరిగెత్తేడు. నిజమే చెరువుకట్టకి రెండు మూడంగుళాల నారలో వుంది నీరు. తూర్పునించి గాలి కూడా మొదలైంది. లోణుకులాడుతున్నది నీరు. అల వేగంగా వస్తోంది. కట్ట యే క్షణంలో యెక్కడ బీటవడుతుందో తెలియడం లేదు. ఊళ్ళోవున్న మగాళ్ళంతా వచ్చేరు. ఎక్కడని ఎంతని మట్టి తవ్వి పోస్తారు? తీసుకుపోయిన గునపాలూ పారలూ ఓ చోట పారేసి గుబులు గుండెలో చెరువుకట్టని చూస్తూ నిల్చుండి పోయినారు

మేఘాలు దట్టంగా ముసిరివున్నాయి. మళ్ళీ వర్షం రావొచ్చు. కుంభవృష్టి కురవొచ్చు చెరువుకట్టకేమయినా వస్తారికే ప్రమాదం. కేవలం ప్రమాదం కాదు. ఊరంకి వూరే లేచిపోతుంది.

చెరువు దిగువనేపు బాగా వల్లపు ప్రదేశం చూసి అక్కడ గండి పెట్టేస్తే గాని వూరు దక్కదని అన్నారు కొందరు. అక్కడ గండే పెడితే చెరువులో చుక్క మిగలకపోగా అసలు చెరువే నామరూపాలు లేకుండా పోతుందని నివారించేరు కొందరు. వాదం పెరిగింది. నువ్వాంటే నువ్వను కున్నారు. తిట్టుకున్నారు. కొంచెం సేపు పోయినాక గుంపు కదుతూన్న మబ్బులా పెరిగి పోతూన్న భయంతో తిరిగి వచ్చేశారు గ్రామీణులు.

వెల్లువ తగ్గలేదు. వానా తగ్గలేదు.

మబ్బుపొక మునిగిపోవడం చూసు కున్నాడు జమలాపురి. అలుగు నిండి పోతోంది. పడమటి కట్టకేటి వెల్లువ— తూర్పున కొత్తావని మింగి కట్టమీద నాల్కలు గోరుతూన్నది వరద.

'ఏటోళ్ళ గుడిసెలెగ్గొడిసెలే గొట్టు కొత్తన్నాయి. ఎగవనేనో వూళ్ళు గొట్టుక పోయినట్టుగుందెహే—' బజాట్లో యువరిదో కొంపా

'ఏదీ—ఏందదీ—?' అడుగుతూ బైటికి వొచ్చేడు జమలాపురి.

'ఏందేంది—భాంచ—వూళ్ళు గొట్టు కొత్తన్నాయి యెల్లువలో—'

ఊళ్ళు గొట్టుకొస్తున్నయా—విసువనింది? ఎక్కడ—ఏ వూళ్ళు? జమలాపురి గొంతులో పొరటాడింది గుబులు—కళ్ళల్లో దిగులు దేవులాడింది. వీర్రంగుడి—తన అత్తారూరు కాదుగదా—??

నారయ్య ధైర్యం చెప్పేడు— 'అవలంతే పైనాడంగవుంటె యీపాటికి ఆడేదు ముంబారాయె జనం—నాన్నప్పుడో మెంక పక్కకి పొయ్యే వుండాలె.

జమలాపురి కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్. నుంగి, తను యింకా మూడవి తన కొడుకూ కళ్ళముందు మెదిలేరు.

వెర్రివాడిలాగ పరుగుతీసి నడిచేడు, పొరకాయ బుర్రా చిల్లిగిడా తీసుకుని.

ఏటి నొడ్డునవే జనం. పొరకాయ బుర్రలు కట్టుకుని తెప్పకొయ్యలు వేసుకుని అందిన సామానుకుని లందెనట్టు లాక్కొం టున్నారు కొందరు నాలుగైదు మిర వాడు బట్టలు పట్టేశారు. అరబోసు న్నారు.

ఒకటి రెండు శవాలు యేట్లో కొట్టుకు పోతూ కన్పించినయ్. తెప్ప కొయ్యలమీద అడ్డబోయినారు గజీతగాళ్ళు. కొంచెం దిగువకి వొచ్చేసరికి ఒడ్డుకి లాక్కువచ్చేరు. ఇద్దరూ ఆడవాళ్ళే పాపం!

వెల్లువలో దొరికిన రెండు శవాలు చెరో చంకన వేసుకుని యింటికి తీసుకు పోతూ వెర్రినవ్వు నవ్వుకుంటున్నాడొకడు.

జమలాపురి మెదడులో పందల రకాలుగా ఆలోచనలు పుట్టుకొస్తున్నయ్. తనకే తెలీకుండానే తాను పూలోకి నడిచేడు. ఇంట్లో నారయ్య లేడు. చిల్లిగిడా, పొరకాయబుర్రా తీసుకుని శివమెక్కిన వాడిలాగ యెగురు తున్న యేటి రొళ్ళ లోపులకేసి నడిచేడు.

చొప్పవాములు కొట్టుకొస్తున్నయ్. చుట్టుగుడిసెలు కొట్టుకొస్తున్నాయి.

ఓ తాటిచెట్టుకి మోకు బిగించి నడుముకి కట్టుకున్నాడు జమలాపురి.

చిల్లిగిడ పట్టించి ఓ సవారు ముందుకి ఒక్కక్కి లాక్కున్నాడు. దగ్గరికి లాక్కోగానే అందులోనుంచి యెగిరి అవతలకు యీకిం దాక పాము ఉరికిపడ్డాడు. భయం వేసింది. నవ్వొచ్చింది.

ఇంతలో నీలిరంగు గుడ్డల్లో ఓ మనిషి కొట్టుకు రావడం కన్పించింది. ఆడమనిషి లాగే వుంది. జమలాపురి మనస్సు కాసేపు తాత్సారం చేసింది. చివరికి తెంపుజేసి యింకొంచెం ముందుకు పోయినాడు. చిల్లగడని పట్టించి నెమ్మదిగా దగ్గరికి లాక్కున్నాడు మనిషిని—శవాన్ని.

చచ్చిపోయిన ఆ మనిషిముఖాన 'భయం' కన్పించింది.

జమలాపురికి చేతులు వొణికినయ్.

శవం మెడలోనించి విషప్పసర్పం వచ్చింది కాసులపేరు.

వణుకుతూన్న కాలితో లాగిపట్టి, రెగ వొణుకుతూన్న చేతుల్తో గుంజి పుటుక్కున తెంచేసుకున్నాడు.

చేతుల్తోపాటుగుండెకూడావొణికిందీవాడు

శవం మూతి బిగించి కోపంతో పగతో చూస్తోంది. ముఖం అటు తిప్పకుండానే వరదలోకి తోసేశాడు 'దాన్ని'. బొడ్లో దోపి వున్న ఉచ్చుమూతిసంచి తీసి అందులో వేసుకున్నాడు కాసులపేరు.

ఒకబండి కొట్టుకు వస్తోంది. దాని వెనక ఒక తెల్లగొడ్డు — ఓ మేక — దాని వెనక ఒక చొప్పవాము.

ఇంకొంచెంసేపు పోయినాక-మరో మనిషి కొట్టుకు వస్తోంది. చిల్లగడని తగిలించి లాగేడు. పాపం పసుపుపిల్ల. పెళ్ళై యేళ్ళేమీ కాలేదు లాగుంది. మెళ్ళో నల్లపూసలపేరు, పుస్తె...స్వాధీనం చేసుకుని వరదలోకి తోసేశాడు శవాన్ని.

ఆకాశం ఉరిమింది. సన్న సన్నగా చినుకులు రాల్తున్నాయి. ఉత్తరం వేపు మబ్బు పెరుక్కొని వస్తోంది. సూర్యుడెక్కడున్నది జాడ జవాబు లేదు.

* * *

జమలాపురి సంచి తడుముకున్నాడు. పాముల బుట్టలాగ బరువుగానే వున్నది సంచి. సంచి తడుముకొంటూంటే మన స్సులో మెదిలినయ్...రొయ్యలూ, మామిడి కాయలు, శవాలు, మెళ్ళో బంగారం, మంచాలు, చొప్పవాములు.

వరుసగా రెండు మూడు శవాలు కొట్టుకొస్తున్నయ్. మనస్సు కాసేపు ఆలోచించడం మానేసింది. కళ్ళు మెరిసినయ్. ముందుకు సాగేడు.

ఊళ్ళో గొడ్లు మోరలెత్తి అరుస్తున్నాయి.

వెనక్కు తిరిగి చూళ్ళేదు జమలాపురి.

అనుకున్నంత పనీ అయింది. చెరువు కట్ట తూముదగ్గరే విరుచుకు పడ్డది. అంతసేపు బ్రహ్మాండమైన తెల్లత్రాచులా బుసలు కొట్టింది. వెల్లువలెత్తి కట్టతోటేటకేసి పరుగుతీస్తున్న జలం కాసేపట్లో సుళ్ళు తిరుగుతూ వెనక్కి పోలేక ముందుకూ పోలేక పోటేసింది.

వరద వూరిచుట్టూ గెరావేస్తోంది.

వెనక్కు తిరిగి చూడలేదు జమలాపురి. ఓ శవం మెళ్ళో యింకో కాసులపేరు, ఇంకో శవం నుంచి గజ్జెలడ్డిగలు.

ఎర్రచీర కట్టుకున్న శవాన్ని దగ్గరికి లాగేరు. బోర్లగిల పడుకుని వుంది శవం. మెళ్ళో తడిమేడు — పసుపు తాడుకున్నపుస్తె తప్పించి నగలేమీ లేవు. పుస్తెకోసం పసుపు తాడీవైపు లాగి బలంగా లాగేడు.

మెడదగ్గర పెసర గింజంత పులిపిరి చేతికి తగిలింది.

గుండె బలంగా ఉలిక్కిపడ్డది చేతిలో నుంచి పుస్తె జారిపోయింది.

ఆకాశానికి చిల్లపడ్డది పగిలే పోయినట్లు ఢళుక్కుమని మెరుపు మెరిసింది. మహావేగంతో ఊరిని ముంచేస్తోంది చెరువు.

జమలాపురికికాళ్ళాడలేదు కళ్ళుచూడలేదు.

కానీ పైనించి యింకా పెద్ద పెద్ద తెప్పలలో కట్టెలేరు స్వైరం విహారం చేయ డానికి ఉరుకుల పరుగుల వరదలతో వస్తూనే ఉంది. ●


జీర్ణశక్తి బాగాఉంటే, ఆకలి బాగావేస్తుంది.,
పాప ఆరోగ్యంగా ఉంటుంది.,
అందాల పాపలకి

అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్



ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి
తయారీయే అని గుర్తుంచుకోండి.

PDSAGM 1266TEB